పాలకుర్తి వాణి
మన పల్లె.. మన ముచ్చట్లు

WANTED విలేకరులు కావలెను
పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..
9866366702, 9963261745


సంపుటి : 01 | సంచిక : 57 | వరంగల్ | మంగళవారం, 11 నవంబర్ 2025 | పేజీలు : 03

## నిరుపేదలకు ఆసరాగా..

# హెచ్ఆర్జేఆర్

- మరోసారి అభాగ్యులు, పేదలకు ట్రస్ట్ సేవలు
- రేపు పాలకుర్తిలో ఉచిత కంటి వైద్య శిబిరం
- యశస్వినిరెడ్డి, ఝాన్సీరెడ్డి చొరవతో ఏర్పాటు



**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి :**

చారిత్రక గడ్డ పాలకుర్తి నియోజకవర్గంపై అడుగుపెట్టిన వీరవనితలు.. ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సీ రెడ్డి పేదలు, అభాగ్యులకు అండగా నిలుస్తున్నారు. ఆపదలో మేమున్నామంటూ అన్నివేళలా వారు ఆసరగా ఉంటున్నారు. ఇప్పటికే ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న వారు.. బుధవారం పాలకుర్తిలో శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అందత్వ నివారణ సంస్థ, హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నారు.

### పేదల కుటుంబాల్లో వెలుగులై..

ఈ నెల 12న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు, జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని బషారత్ ఫంక్షన్ హాల్ లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నారు. శిబిరంలో ఉచితంగా కంటి పరీక్షలు చేయబడతాయి. చూపులో లోపం ఉన్నవారికి చూపు మెరుగుపడే విధంగా ఆపరేషన్ చేసి, ఐ.ఓ.ఎల్ (IOL) అమర్చనున్నారు. వారికి కంటి ఆపరేషన్, భోజనం, వసతి ఇతరత్రా సకర్యాలు శంకర కంటి ఆసుపత్రితో అందనున్నాయి. ఈ శిబిరానికి వచ్చే పెద్దలు, వృద్ధులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ కాపీలు, కుటుంబ




సభ్యుల ఫోన్ నంబర్, వాడుతున్న మందులు వెంట తీసుకురావాలని నిర్వాహకులు కోరుతున్నారు. ఇక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, రాష్ట్ర నాయకురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి అభాగ్యులకు అండతోపాటు నిరుపేదలకు వెన్నుదనుగా నిలుస్తున్నారు. ఏ రూపంలోనైనా పేదలకు ఇబ్బందులు ఉన్నా.. ప్రమాదాల్లో గాయపడ్డ.. ఒకవేళ తనువు చాలించినా.. బాధిత కుటుంబాలకు వారు విరివిగా సాయం చేస్తున్నారు. వెంటనే వాలిపోయి పరామర్శిస్తున్నారు. ఓదారుస్తూ ధైర్యం చెబుతున్నారు. కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తున్నారు. మరికొందరికి ఏకంగా వైద్య ఖర్చులతో పాటు ప్రభుత్వ పరంగా సాయం అందేలా వారు చర్యలు తీసుకుంటున్నారు.

### యువతకు ఉపాధి చూపిస్తూ..

ఇక నియోజకవర్గ యువతకు వీరవనితలు ఉద్యోగ మేళాలతోపాటు పెద్ద పెద్ద నగరాలు, పట్టణాల్లో ఉన్నత విద్య అభ్యసించిన వారికి కొలువులు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ శివారులో సుమారు 100 ఎకరాల్లో స్కిల్స్ డెవలప్మెంట్ పథకంతో ఓ మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఉపాధి దక్కేలా స్కిల్స్ మెరుగుపడేలా వారికి శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రత్యేక నైపుణ్యాలతో కూడిన శిక్షణను సైతం అందిస్తున్నారు. ఇది నిరంతరంగా చేపట్టేలా కొనసాగేలా భవిష్యత్తు కార్యాచరణను సైతం వారు రూపొందిస్తున్నారు.

### విద్యార్థులు, మహిళల సంక్షేమమే ధ్యేయంగా

నియోజకవర్గంలోని బాలికలు, మహిళల సంక్షేమం, అభ్యున్నతి కోసం ధీరవనితలు ప్రత్యేకంగా చొరవ తీసుకుంటున్నారు. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నాయకుల సమాచారంతో వెంటనే సాయం చేసేందుకు వాలిపోతున్నారు. అలాగే రానున్న రోజుల్లో బాలికల సంక్షేమం కోసం ఓ ప్రత్యేక కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలుస్తోంది. నియోజకవర్గ వ్యాప్తంగా అమలు చేసేందుకు కసరత్తు కూడా ప్రారంభించారు. ప్రతి ఏటా పదో తరగతి వార్షిక ఫలితాల్లో అత్యధిక మార్కులు, పాయింట్లు సాధించిన విద్యార్థులకు నియోజకవర్గ వ్యాప్తంగా నగదు సాయాన్ని కూడా అందజేస్తున్నారు.





# దరఖాస్తులను పరిష్కరించండి

- ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలను సందర్శించండి
- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**పాలకుర్తి వాణి, జనగామ :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తు లను స్పెషల్ డ్రైవ్ తో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పైన వినతులను కలెక్టర్ స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తు లు పెండింగ్ లేకుండా అన్ని శాఖల అధికారులు పూర్తి స్థాయి లో పరిష్కరించాలన్నారు. 13న కలెక్టరెట్ లోని ఉద్యోగులు, మీడియా వారికి మెడికల్ క్యాంపు నిర్వహణ ఉంటుందని, అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా అధికారులు, మండల స్పెషల్ అధికారులు, తహసీల్దార్లు ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. జనగామ మండలం పెద్ద పహాడ్ కి చెందిన పోతుల రేణుక, పుష్ప అనే మహిళలు తనకు అంత్యోయ కార్డు మంజూరు చేయాలనీ కోరగ.. స్పందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పాలకుర్తి మండలం లక్ష్మి నారాయణ పురం గ్రామానికి చెందిన బోడిగే బండ మల్లు అనే వ్యక్తి వారి తండ్రిగారి పేరు మీద ఉన్న భూమిని అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు పట్టా చేయించుకున్నారని, అట్టి భూమిని వారసులైన తమ పైన ఎక్కించగలరని కోరారు. కార్యక్రమం లో అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్, ట్రైని స్పెషల్ డిప్యుటీ కలెక్టర్ తేజస్విని, డి ఆర్డీ వో పీడీ వసంత, కలెక్టరేట్ ఏ ఓ శ్రీకాంత్, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## చిన్న నీటి పారుదల గణాంక ప్రక్రియ

**పాలకుర్తి వాణి, జనగామ :** చిన్న నీటిపారుదల గణాంక వివరాల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ లో 7వ చిన్న నీటి పారుదల గణాంక నిర్వహణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. వచ్చే సహజ, మానవ నిర్మిత బోరుబావులు చెరువులు, కుంటలు, కాలువలు తదితర వివరాలన్నింటిని పకడ్బందీగా సేకరించాలని అన్నారు. చిన్న నీటిపారుదల వివరాలన్నింటినీ ఖచ్చితత్వంతో నమోదు చేయాలని తహశీల్దార్లకు ఆదేశాలు ఇచ్చారు. అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) బెన్ షాలోమ్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి చిన కోట్యా నాయక్ , వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఫైర్ స్టేషన్ అధికారిని సస్పెండ్ చేయాలని వినతి

**పాలకుర్తి వాణి, మహబూబాబాద్:** డోర్నకల్ మండలంలో ఫైర్ స్టేషన్ అధికారి, మరిపెడ మండల ఫైర్ స్టేషన్ ఇన్చార్జి అధికారిని విధుల నుంచి తొలగించాలని ఆంగోత్ చందులాల్ లంబాడి హక్కుల పోరాట సమితి (LHPS) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. ఖమ్మం నుండి రాకపోకలు సాగిస్తూ సమయపాలన పాటించకుండా విధులకు డుమ్మా కొడుతూ విలాసాలకు ఎక్కువ సమయం కేటాయిస్తున్నరని వాపోయారు. ఆ అధికారిని సస్పెండ్ చేయాలని జిల్లా అధికారులకు ఆయన నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. డోర్నకల్ ఒక్క మండలానికి సరిగా పనిచేయని ఈ అధికారికి మరిపెడ ఫైర్ స్టేషన్ అధికారిగా నియమించడంతో పూర్తిస్థాయిలో విఫలమయ్యారన్నారు. అలాగే నిబంధనలకు విరుద్ధంగా విచ్చలవిడిగా ఫైర్ అనుమతులను ఇచ్చేస్తున్నారని, ఫైర్ అనుమతి ఇచ్చేముందు నిబంధనలకు లోబడి ఉందా లేదా అని చూడకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్నారు.





# అందెశ్రీకి సాహితీ అభిమానుల నివాళులు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** ప్రజా ఉద్యమాలకు తన శక్తి, యుక్తులను దారపోసిన కవి, గాయకుడు, రచయిత అందెశ్రీ మృతి పట్ల పాలకుర్తి సాహితీ అభిమానులు సోమవారం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని సామాజిక ఉద్యమకారుడు కొనుకటి కళింగరాజు ఆధ్వర్యంలో నిర్వహించగా సాహితీ అభిమానులు పాల్గొని కొవ్వొత్తులు వెలిగించి అందెశ్రీ అనుభవాలు, ఆలోచనలు భావితరాలకు స్ఫూర్తిని ఇస్తున్నాయని వ్యక్తులు అన్నారు. అందెశ్రీ ఆశయ సాధనలో సామాజిక ఉద్యమాలు పెంపొందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గడ్డం యాక సోమయ్య, జి సాంబయ్య, చెరుపల్లి అశోక్, ప్రముఖ వ్యాపారవేత్తలు పన్నీరు సారంగపాణి, నంద్యాల ఉమాకర్, జలగం నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# నవీన్ యాదవ్ గెలుపు కోసం పూజలు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం పాలకుర్తిలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నియోజకవర్గ యాదవ సంఘం నాయకులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి అభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీ దేవస్థానం చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి యాదవ్, జిల్లా యాదవ సంఘం నాయకులు పాండు కృష్ణ యాదవ్, బెల్లి దేవేందర్ యాదవ్, పాలకుర్తి యాదవ సంఘం మండల అధ్యక్షులు సలేంద్ర శ్రీనివాస్ యాదవ్, పాలకుర్తి యాదవ సంఘం మండల కార్యదర్శి సంగి వెంకన్న యాదవ్, మండల యాదవ సంఘం నాయకులు చిలువేరు బాలరాజు యాదవ్, యాదవ సంఘం యూత్ అధ్యక్షులు షీలా లింగయ్య యాదవ్, బెతి కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం



**పాలకుర్తి వాణి, పెద్దవంగర:** మండలంలోని ఉప్పరగూడెం, బొమ్మకల్, కోరిపెల్లి గ్రామాలలో జ్యోతి, జననీ, శ్రీ వేంకటేశ్వర ఐకేపీ గ్రామసమైక్యల ఆధ్వర్యంలో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి. ఆయా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను APM ఎండి పాషా, మండల వ్యవసాయ అధికారి స్వామి నాయక్ కలసి ప్రారంభించారు. రైతులు నిబంధనలకు లోబడి తేమ శాతంతో ప్రభుత్వ మద్దతు ధరకు ఐకేపీ సెంటర్లలో విక్రయించాలని దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో సి సి లు సుధాకర్ , సుజాత, ఉమ ఆపరేటర్ అనిల్, ఆయా గ్రామసమైక్యల ప్రతినిధులు చంద్రారెడ్డి, మహిళలు, రైతులు పాల్గొన్నారు.



# సోమనాథుని ఆలయంలో కార్తీకదీపాలు



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** కార్తీక మాసం పురస్కరించుకొని పాలకుర్తిలోని సోమనాథుని శివాలయంలో సోమవారం రాత్రి కార్తీక దీపాలను భక్తిశ్రద్ధలతో మహిళలు వెలిగించారు. ప్రత్యేక దీపాల వెలుగులతో ఆలయం దేదీప్యమానంగా వెలిగిపోయింది. శివనామ స్మరణలను మహిళలు జపించి దీపాలు వెలిగించారు.



# సోమేశ్వరాలయానికి పోటెత్తిన భక్తులు

- **గర్భగుడి ఎదురుగా ఆకట్టుకున్న భక్తురాలి శివుడి రంగోలి**
- **శ్రీసోమేశ్వరాలయంలో కార్తీక దీపోత్సవం**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగాం జిల్లా పాలకుర్తిలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో సోమవారం కార్తీక మాసం సందర్భంగా, భక్తులు పోటెత్తారు.. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించి భక్తులు మొక్కలు చెల్లించుకున్నారు.. ఉసిరి జమ్మి చెట్లకు దీపాలను వెలిగించి దీపారాధన చేసారు. చండిక అమ్మవారి ఆలయంలో కార్తీక దీపోత్సవం వైభ వంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులు కార్తీక దీపాలు వెలిగించారు. దీపోత్సవంలో పాల్గొన్న మహిళలకు తాంబూలం, ప్రసాదం వాయినంగా అర్చకులు అందజేశారు. జనగామ జిల్లా కేంద్రానికి చెందినపెద్ది కుసుమ భక్తురాలు కళ నైపుణ్యంతో ఆలయంలో స్వామివారి గర్భగుడికి ఎదురుగా శివుడి తపస్సు చేసిన చిత్రాన్ని రకరకాల గంగులతో అందంగా ముగ్గురూపంలో చిత్రాన్ని గీసి ఆకట్టుకుంది. మహిళ వేసిన చిత్రానికి ఆలయానికి వచ్చిన భక్తులు ఆలయ అధికారులను అందరినీ ఆకర్షించేలా చేసింది. కుసుమ గీసిన శివుడి చిత్రానికి భక్తులు సెల్ఫీల కోసం పోటీపడ్డారు.



# దేశ రాజధానిలో భారీ పేలుడు


- **ఎర్రకోట సమీపంలో కారులో పేలుడు**
- **10 మంది మృతి, 24 మందికి గాయాలు**
- **ఢిల్లీలో హైఅలర్ట్, సరిహద్దుల్లో భద్రత కట్టుదిట్టం**



**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** దేశ రాజధాని భారీ పేలుడుతో దద్దరిల్లింది. కారు పేలుడు ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఇప్పటికే పది మంది మృతిచెందగా.. 24 మంది గాయపడ్డారు. గాయపడ్డ వారిని స్థానిక ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. భారీ పేలుడు ధాటికి మనుషుల శరీర భాగాలు చెల్లా చేదురయ్యాయి. అగ్నిమాపక వాహనాలు ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చాయి. ఢిల్లీ పోలీసు విభాగానికి చెందిన ప్రత్యేక దర్యాప్తు బృందం సహా ఇతరత్రా దర్యాప్తు విభాగాలు రంగంలోకి దిగి దర్యాప్తును చేపట్టాయి. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. పేలుడు స్థలంలో చుట్టుపక్కల ఉన్న పలు కార్లు, ద్విచక్ర వాహనాలు, ఆటోలు మంటల్లో కాలి బూడిదయ్యాయి. కారులో ఉంచిన పేలుడు పదార్థాలను దూరం నుంచి ఎవరైనా రిమోట్ కంట్రోల్ సాయంతో పేల్చి ఉంటారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సోమవారం ఢిల్లీలోని పర్యాటక ప్రదేశాలకు మార్కెట్లకు సెలవు కావడంతో ప్రమాద తీవ్రత తక్కువగా ఉందని స్థానికులు చెబుతున్నారు. పేలుడు నేపథ్యంలో ఢిల్లీ సహా ఇతర ప్రధాన నగరాల్లో హై అలర్ట్ ప్రకటించారు. ఢిల్లీ, హర్యానా, యూపీలను కలిపే అన్ని రహదారులు, సరిహద్దు పాయింట్లను వద్ద నిఘాను పటిష్టం చేశారు. రైల్వే స్టేషన్ల తో పాటు మెట్రో స్టేషన్లు ఇతరత్రా రద్దీ ప్రాంతాల్లో భద్రతను పెంచారు.

# ప్రముఖ రచయిత అందెశ్రీ కన్నుమూత

- **ఇంట్లోనే ఒక్కసారిగా కుప్ప కూలిన కవి**
- **సీఎంతోపాటు మేధావులు, ప్రముఖుల సంతాపం**



**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** ప్రముఖ తెలంగాణ కవి, రచయిత అందెశ్రీ సోమవారం ఉదయం హైదరాబాదులో కన్నుమూశారు. ఆయన నివాసంలో తీవ్ర అస్వస్థతకు గురై ఒక్కసారిగా కుప్పకూలారు. కుటుంబ సభ్యులు ఆయనను చికిత్స నిమిత్తం హుటాహుటిన గాంధీ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే అందెశ్రీ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. భౌతికకాయాన్ని కుటుంబ సభ్యులు ఆస్పత్రి నుంచి లాలాపేటలోని ఇంటికి తరలించారు. జిహెచ్ఎంసి ఇండోర్ స్టేడియంలో అభిమానుల సందర్శనార్థం భౌతిక దేహాన్ని ఉంచారు. అందెశ్రీ అసలు పేరు ఎల్లయ్య. 1961 లో సిద్దిపేట జిల్లాలో జన్మించారు. భవన నిర్మాణ కార్మికుడిగా గొర్రెల కాపరిగా ఆనాడు ప్రస్థానం ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం ఉద్యమంలో కీలకపాత్ర పోషించి మాయమైపోతున్నడమ్మా అనే గీతంతో మంచి పేరు ప్రఖ్యాతలు పొందారు. అందెశ్రీ రాసిన జయ జయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర గీతంగా గుర్తించింది. ఆయనకు తెలంగాణ ప్రభుత్వం అప్పట్లోనే కోటి రూపాయల పురస్కారాన్ని కూడా అందించింది. ప్రభుత్వ అధికారక లాంఛనాలతో దహన సంస్కారాలు నిర్వహించారు. 2006లో నంది పురస్కారం, 2014లో అకాడమిక్ ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ డాక్టరేట్, 2017 దాశరధి సాహితి పురస్కారం, 2022లో జానకమ్మ జాతీయ పురస్కారం, 2024 లో దాశరధి కృష్ణమాచార్య సాహిత్యం సాహితీ పురస్కారం కవికి లభించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు, వక్తలు రచయితలు, మేధావులు అందెశ్రీ మృతి పట్ల ప్రగాఢ విచారం తెలియజేశారు. కుటుంబ సభ్యులకు వారు సానుభూతి తెలియజేశారు.

## సోమేశ్వర ఆలయానికి

# లక్ష రూపాయల విరాళం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి భక్తుడు రూ,, 1,00,000 విరాళం అందజేసినట్లు ఆలయ ఈవో భాగం లక్ష్మీప్రసన్న సోమవారం తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన కీసర వెంకటరెడ్డి, విజయ శ్రీ దంపతులు ఆలయానికి కార్తీక మాసంను పురస్కరించుకొని, ఆలయానికి మొక్కుగా విరాళం అందజేసినట్లు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341